Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

ప్రజాశక్తి

Vol. 2, no. 100

(Apr. 15, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 100

(Apr. 15, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486

4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 15—4—47 మంగళవారం [సంచిక 100

ఇండియాకు రష్యా రాయబారి

న్యూఢిల్లీ, ఏప్రియల్ 13

భారత ప్రభుత్వం ఈ క్రింది ప్రకటన చేసింది :

"భారతదేశానికీ, సోవియట్ రష్యాకూ ఉన్న స్నేహ సంబంధాలను మరింత దృఢతరం చేయడంకోసం రాయబార రాయబారులను నియమించుకోవేందుకు రెండు ప్రభుత్వాలూ అంగీకరించాయి."

మాస్కో రేడియోకూడ ఇదేవిధంగా ప్రకటించింది.

త్వరలో సోవియట్ రాయబార కార్యాలయం భారత దేశంలోను, భారత రాయబార కార్యాలయం సోవియట్ రష్యాలోను ఏర్పడతాయి.

నర్సారావుపేట తాలూకాలో తీవ్ర ఆహార పరిస్థితి

(విలేఖరి తంతి)

వినుకొండ, ఏప్రిల్ 14

నెల రోజులనుంచి తాలూకాకు ఆహార ధాన్యాల సప్లయి లేనేలేదు. వినుకొండలోని రేషన్‌షాపులకూడా ఖాళీ అయి పోయినాయి. పోష్టలు, రివెన్యూ ఉద్యోగులు తమ తమ అధికారులకు తంతులు పంపారు. ప్రజలు తిండిలేక మాడి పోతున్నారు. పరిస్థితి చాల ఆందోళనగా వుంది.

మన విభేదాలను వైస్రాయి పరిష్కరించలేడు

ఇష్టంలేనివారిని వదిలివేసి మిగతవారు పురోగమించాలి

పండితనెహ్రూ ప్రసంగం

న్యూఢిల్లీ, ఏప్రెల్ 13

జలియన్ వాలాబాగ్ దినోత్సవ సందర్భంలో పెద్ద బహిరంగసభ జరిగింది. అందులో ఉపన్యసిస్తూ పండిత నెహ్రూ ఇలా అన్నాడు :

"ఏదో ఒకటి నిశ్చయించుకో వలసిన సమయం ఆసన్నమైనది. వివిధ పార్టీలకు చెందిన బాధ్యతగల వ్యక్తులు కలిసి మాట్లాడుకొని ఆఖరు నిర్ణయం తీసుకోవడం అత్యవసరం. నెలరోజులక్రితమే కాంగ్రెస్‌వర్కింగు కమిటీ సంప్రదింపులకు ముస్లిం లీగును ఆహ్వానించింది. అందుకు లీగు ఇంతవరకూ సమాధాన మివ్వ లేదు. ఇది చాలా చిత్రంగా ఉంది. మూడువారాలుగా సంప్రతింపులుసాగి స్తున్న వైస్రాయి మన విభేదాలను పరిష్కరించాలని కాంగ్రెస్ వాంఛిం చడంలేదు. భారతీయులే తమ భవి ష్యత్తును నిర్ణయించుకోవాలి.

"ముస్లింలీగుకోరే పాకిస్తాన్ విషయం సంప్రదింపులతోనైనా ఏర్పడాలి. లేక పోరా టంతోనైనా సాధించుకోవాలి. అంతేగాని వేరే మార్గంలేదు. భారతదేశం త్వరలో స్వతంత్రమై బలవత్తరం కావాలని నా ఆశ. నా అభిప్రాయం ప్రకారం మానవ భార తాన్ని నిర్మించుకొనేవీలు చిక్కుతుందని ఆశి స్తున్నాను. మన దారికి ఆటంకంగా ఉండే వారి దారిని వారిని పోనిద్దాం. కనీసం 80 వంతులో, 90 వంతులో ఉన్న మిగత భారతదేశమైనా ముందుకు సాగిపోవాలి.

"భావి భారతదేశంలో ఏ మత ప్రాబల్యమూ ఉండరాదు. హిందువుల రాజ్యం కాని, ముస్లిముల రాజ్యం కాని కాక భార తీయుల రాజ్యం ఏర్పడాలి. మత ప్రభుత్వాల కాలం పోయింది.

జలియన్‌వాలాబాగ్ చారిత్రక సంఘటన

"జలియన్‌వాలాబాగ్ సంఘటన చారిత్రక మైనది. ఆ రోజు తర్వాత మానవ చైతన్యం దేశాన్ని సంచలింపజేసింది. బ్రహ్మాండమైన రాజకీయోద్యమం బయలుదేరింది. ఆ పోరా టం త్వరలో ముగియనున్నది. బ్రిటిష్ పాలనం అంతం కానున్నది. వారు తమ ప్రయాణానికి ఒక తేదీ నిర్ణయించడం జరిగింది (?)లయినది.

1946 ఆగస్టు తర్వాతే మతకలహాలు చెలరేగాయి

"మతకలహాలు పూర్వం కూడ ఇండియాలో ఉండేవి. కాని 1946 ఆగస్టు తర్వాత శాంతిప్రమయ్యాయి దేశంముందుకుపోతున్న సమయంలో కొందరీ తగాదా లేపారు. రాజ కీయంగా ఒత్తిడి లేవాలని కొందరి తగాదాలు తెచ్చారు. వారికి బ్రిటిష్ ప్రభుత్వం వెళ్ళి పోవడం కూడ ఇష్టంలేదు కాబోలు.

"ముస్లింలీగు ఆశయం పాకిస్తాన్. అది కొందరికి నచ్చుతుంది, కొందరికి నచ్చడం లేదు. ఈ సమస్య ఎలా పరిష్కారమవు తుంది? పరస్పర సంప్రతింపులవల్లనైనా లేక పోట్లాటతోనైనా దానిని తేల్చుకోవాలి. మరోమార్గంలేదు. లీగు పాకిస్తాన్ ఎలాంటిదో నిర్వచించడంలేదు. ఈ పరిస్థితి స్పష్టంకాక పోతే చాల ఇబ్బందులు ఏర్పడక తప్పవు.

మనం ఐక్యతతో పురోగమించాలి

"మనదేశాన్ని బలవత్తరంచేసి నలభై కోట్ల ప్రజల జీవన స్థాయిని ఉన్నతం చెయ్యాలి. కేవలం బ్రిటిష్ సేనలను పంపి వేస్తే చాలదు. మనం ఐక్యతతో పురోగ మించాలి. మనతో రావడానికి కొందరికి ఇష్టంలేదు, అది దురదృష్టకరం. కాని ఇష్టం లేనివారిని మనం బలవంతం పెట్టలేము.

"గత 28 ఏళ్ళుగా బ్రిటిషు సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడాము. కాని గత ఏడెనిమిది నెలలుగా పద్ధతులు మారాయి. సోదర కలహం మూలంగా భారతదేశానికి అపఖ్యాతి వస్తున్నది. దౌర్జన్యంతో, బలా త్కారంతో ఏ రాజకీయ లక్ష్యాన్నీ సాధించ లేరు.

ఇతర దేశాలతో సంబంధం

"భారతదేశ మింకా స్వతంత్రం కాక పోయినా, అంతఃకలహాలున్నా ఆశియా స్వతంత్ర దేశాలకునాయకత్వం వహిస్తూంది. ఇక స్వతంత్ర భారతదేశం భవిష్యత్తులో యెంత ప్రాముఖ్యత వహించగలదో మనం ఊహించుకోవచ్చు. ఇంకొక పెద్ద దేశంతో రాజకీయ సంబంధాలు ఏర్పడుతున్నవి. (సోవియట్ రష్యా) ఇటీవల అంతఃకలహాలే లేకపోయి ఉంటే ఎంతో ఉన్నత స్థాయికి పోయి ఉండేవారం.

ఐక్యతో విభజనో తేలిపోవాలి

"భారతదేశం ఒకటిగా ఉండాలా, విభజన కావాలా అనేది త్వరలో తేలిపోవాలి. ఏ రాష్ట్రాన్నిగాని, ఏ ప్రాంతాన్నిగాని హిందూ స్థాన్‌లోనో, పాకిస్తాన్‌లోనో చేరమని బల వంతం చేయలేము. సింధు 1946 జూన్‌లో తాను స్వతంత్ర మైపోతానని ప్రకటించింది. అలా వేరుపడడం ఆ రాష్ట్రానికే నష్టమని లీగు నాయకులు భావించడంలేదు. బెంగాలు పరిస్థితి అలాగేఉంది. బెంగాలు, పంజాబు రాష్ట్రాలలోని కొన్నిభాగాలు విడిపోవాలను కుంటే వారినెవ్వరూ అటంకపరచలేదు."

ఏమైనాసరే పాకిస్తాన్ వదలరాదు

లీగు పార్టీ సమావేశంలో జనాబ్ జిన్నా ఉద్బోధ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

కేంద్ర శాసనసభలోని ముస్లింలీగు పార్టీ సమావేశం జరిగింది. జనాబ్ జిన్నా అధ్య క్షత వహించారు. తాత్కాలిక ప్రభుత్వంలోని లీగు సభ్యులుకూడ సభలో పాల్గొన్నారు. కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

జనాబ్ జిన్నా మాట్లాడుతూ ఇలా అన్నా డని తెలుస్తున్నది :

"ఏమైనాసరే పాకిస్తాన్ వాంఛనుండి మనం అణుమాత్రంకూడ దిగి రారాదు. భవిష్యత్తులో ఎలాంటిస్థితి వచ్చినాసరే లీగు పార్టీ పాకిస్తాన్‌కోసం గట్టిగా పోరాడాలి. దానిని వదిలివేయరాదు."

పంజాబు నాయకులు జిన్నాతో ఈ రోజు సంప్రతించారు.

బీహారులో గాంధీజీ

పాట్నా, ఏప్రిల్ 13

వైస్రాయితో సంప్రతించి తిరిగి గాంధీజీ బీహారు చేరుకున్నారు.

స్వతంత్రంవస్తే తగాదాలు పోతాయి

రాజేంద్రప్రసాద్ ప్రసంగం

బొంబాయి ఏప్రిల్ 13

ఈరోజు సాయంకాలం చౌపటీలో బొంబాయి రాష్ట్రకాంగ్రెస్ కమిటీ బాబు రాజేంద్రప్రసాదుకు ఒక సన్మాన సభను ఏర్పాటుచేసింది. లక్షమంది ప్రజలు సభకు వచ్చారు. యస్. కె. పాటిల్ అధ్యక్షత వహించాడు. ఆ సభలో రాజేంద్రప్రసాదు ఇలా ఉపన్యసించాడు.

"మన దేశానికి స్వతంత్రం వచ్చింది. ఆ బాధ్యతను మనం గుర్తించినవెంటనే యీ కల్లోలాలన్నీ ఆగిపోతాయి. రెండోయుద్ధం మానవజీవితాన్ని సంచలింపజేసింది. పాత ఆర్థిక, సామాజిక నైతిక-విలువలు పోయాయి. ఈ బ్రహ్మాండమైన విప్లవ విజృంభణ మన దేశానికి ప్రాకింది. మనదేశం ఇప్పుడొక కల్లోలపరిస్థితిలో ఉన్నది. ఈతుఫానుతర్వాత శాంతి సౌభాగ్యాలు ఏర్పడతాయి.

మతకలహాలకు బ్రిటన్ మూలం

"పూర్వం హిందూ-ముస్లిం తగాయి దాలు కేవలం మతానికి సంబంధించేవుండేవి. గోవధ, మసదులముందు సంగీతం లాంటివే అప్పటి తగాయిదాలకు కారణాలు. ఇలాంటి చిన్న తగాదాలు తప్పితే హిందూ-ముస్లిం ములు రాజకీయ ఆర్థిక విషయాలలో కలిసి మెలిసి పనిచేసేవారు. బ్రిటిష్ ప్రభుత్వము ఏర్పడిన తర్వాత వారి విభేదాలను రాజకీయ ముగా పెద్దవి చేశారు. తమ సామ్రాజ్యవాద ప్రయోజనాలకువీనిని వుపయోగించుకున్నారు.

"ఇప్పటి హిందూ-ముస్లిం తగాదాలు కేవలం రాజకీయమైనవి. వీటికి ఒకరిమీద ఒకరికున్న అనుమానాలే కారణం. బ్రిటన్ పోతే ఎవరు తమపై పెత్తనంచేస్తారో అని ఏ మతానికామతం వారనుకుంటున్నారు. ఒక సారి బ్రిటిష్ పాలన నిర్మూలనమైపోతే అప్పుడుస్వతంత్రం విలువను హిందూముస్లిం సామాన్య ప్రజలు గుర్తిస్తారు. అప్పుడు తగాదాలన్నీ తీరిపోతాయి.

"ఈలోగా బ్రిటన్‌నుంచి అధికారాన్ని లాక్కొనేందుకు మనం పనిచేయాలి. ప్రజల కోసం పాలనను సమర్థతతో నడపాలి. దేశంలో శాంతి నెలకొల్పాలి. ఈ దారుణ సంఘటనల్లో ఎందరో అమాయకులు నాశనమైపోతున్నారు. ఎంతో రక్తపాతం సాగుతున్నది. దీని నాపాలి.

ప్రజల యోగక్షేమాలు చూడాలి

"స్వరాజ్య సాధనకన్నా ప్రజల యోగ క్షేమాలను దృష్టిలో ఉంచుకొని పాలించడం కష్టం. కాంగ్రెస్ ఇంతవరకు స్వరాజ్య పోరాటం నడిపింది. ఇప్పుడు కొత్త సమ స్యలు ఎదుర్కొంటున్నవి. దరిద్ర నిర్మూ లనకు ప్రజల ఆహార వస్త్ర ఉద్యోగాలకు మనం పనిచేయవలసి ఉన్నది. ఈ విష యంలో ప్రజలు ప్రభుత్వంతో సహకరిం చాలి. గాంధీజీ నాయకత్వాన్ని అనుసరించి మన సమస్యలను పరిష్కరించుకోవాలి."

పౌరసత్వ హక్కులకొరకు నేపాల్ కాంగ్రెస్ పోరాటం

ఏప్రిల్ 13 నుంచి సత్యాగ్రహ ప్రారంభం

కలకత్తా, ఏప్రిల్ 13

నేడు నేపాల్‌లోను, భారతదేశంలోను గల నేపాల్ ప్రజాప్రతినిధులు నేపాల్ నేష నల్ కాంగ్రెస్ ఆధ్వర్యాన జగ్గానీ అనే చోట సమావేశమై పౌరసత్వహక్కులు కావాలనీ, రాజకీయ ఖైదీలను విడుదల చేయాలనీ కోరుతూ నేటినుంచే సత్యాగ్రహం ప్రారంభించడానికి తీర్మానించారు. సమా వేశానికి సోషలిస్టునాయకుడు రామమనోహర లోహియాకూడ విచ్చేసినారు. ఆ సభలో ఈ విధంగా తీర్మానించారు.

"పౌరసత్వహక్కులను సాధించడానికై చేసే సత్యాగ్రహం కేవలం అహింసా పద్ధతులపై సాగుతుంది.

"నేపాల్ రాజ్యానికి మహారాజా చక్రవర్తి అధికారిగా వుండాలనీ, బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పరచాలనీ నేపాల్ నేషనల్ కాంగ్రెసు కోరుతూంది. మా సత్యాగ్రహం ప్రభువును అవమానించడానికికాదు. ఇప్పటి సత్యాగ్రహం పౌరసత్వ హక్కులకొరకే. బాధ్యతాయుత ప్రభుత్వసాధనం దాని వుద్దేశం కాదు."

మార్చి 26న కలకత్తాలో సమావేశమై నేపాల్ ప్రభుత్వం తన దృక్పథాన్ని మార్చు కొనకుంటే సత్యాగ్రహం చేయాలని నేపాల్ కాంగ్రెస్ తీర్మానించింది. నేపాల్‌లో మీటింగులు పెట్టరాదు. పత్రికలు పుస్తకాల ప్రకటన నిషిద్ధం. చివరకు ఆలోచన కూడా నిషిద్ధం.

వంగరాష్ట్ర విభజనకై ప్రజాభిప్రాయం తీసుకోవాలి

బెంగాల్‌రాష్ట్ర కాంగ్రెస్‌కమిటీ తీర్మానం

కలకత్తా, ఏప్రిల్ 13

"వంగరాష్ట్ర విభజన విషయమై ప్రజాభి ప్రాయం ఎట్లున్నదో తెలుసుకొనేటందుకై ప్లెబిసైట్ తీసుకోవాలి" అని వంగరాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు సురేంద్ర మోహన్ ఘోష్‌రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో ప్రకటన చేశారు. బెంగాల్ విభజనను కోరుతూ ఈ మధ్య రాష్ట్రకాంగ్రెసు కమిటీ చేసిన తీర్మానాన్ని వివరిస్తూ ఆయన ఇల్లా చెప్పారు.

"మన తీర్మానాన్ని ప్రజలు బలపరుస్తు న్నదీ లేనిదీ తెలుసుకొనేటందుకై ప్లెబిసైట్ తీసుకోవాలి. దానికై ప్రతిగ్రామంలోనూ సంస్థలను నిర్మించాలి. మంచి క్రమశిక్షణ గల వలంటీరు దళంకూడా అవసరమే. సరి హద్దుల నిర్ణయానికిఒక ఉపసంఘం వేయాలి. వీటికి సంబంధించిన పనులన్నీ సాగించ డానికై కార్యాచరణసంఘం ఒకటి ఏర్పరచాలి. ఇది జరిగేలోపున రాష్ట్ర తీర్మా నాన్ని ప్రజలలో రాష్ట్ర, జిల్లా, తాలూకా, గ్రామ కాంగ్రెస్ కమిటీలు తీవ్రంగా ప్రచా రం చేయాలి.

"గత పదిఏళ్ళ లీగ్ ప్రభుత్వంలో కలిగిన అనుభవం హిందువులు అభివృద్ధి పొందాలంటే రాష్ట్ర విభజన అవసరమనే అభిప్రాయాన్ని కలిగించింది. మతకలహాలు నివారించడానికి ఇదే మంచి పద్ధతియని లీగు కూడా గుర్తించాలని కోరుతున్నాను. లేక పోతే బెంగాల్ అంతటా జాతీయవాదులయిన హిందూ—ముస్లిం బెంగాలీల తరపున ప్రజాపోరాటాన్ని సాగిస్తాము"

శ్రీ తుషారకాంతిఘోష్ అధ్యక్షతన జరి గింది.

మతకలహాల ప్రమాదం తప్పించుకొనే టందుకై బెంగాల్‌ను రెండుగా విభజించాలని కోరారు. డాక్టర్ జె. కె. సేన్ నాయకత్వాన 28 మందితో గూడిన కార్యాచరణసంఘం ఏర్పడింది.

ముస్లిం నేషనల్‌గార్డ్సు లీగుయొక్క ప్రత్యేక సైన్యాలనీ, రాయ్ చౌదరి (స్టేట్ కౌన్సిల్ సభ్యులు) ఉపన్యసించారు. అల్ప సంఖ్యాకుల రక్షణ జరగాలంటే రెండు ప్రాంతీయ మంత్రివర్గాలు ఏర్పడాలని చెప్పారు.

బెంగాల్ విభజన తప్ప హిందూ అల్ప సంఖ్యాలకు మరో రక్షణమార్గం లేదని శ్రీ తుషారకాంతఘోష్ చెప్పారు.

బెంగాల్ విభజనకై కార్యాచరణ సంఘం

న్యూఢిల్లీ, ఏప్రియల్ 13

ఢిల్లీలోవున్న హిందూ బెంగాలీల సమా వేశం అమృతబజారు పత్రికా సంపాదకులు

విభజనే విధ్వంసాన్ని ఆపగలదు

స్వర్ణసింగ్, సచార్‌ల ప్రకటన

లాహోర్, ఏప్రియల్ 12

పంథిక్ అసెంబ్లీ పార్టీనాయకుడు సర్దార్ స్వర్ణసింగ్, కాంగ్రెస్ అసెంబ్లీ పార్టీ నాయ కుడు లాలాభీమ్‌సేన్‌సచార్‌గార్లు ఈవిధంగా ప్రకటిస్తున్నారు :

"ప్రస్తుత ప్రతిష్ఠంభనను పోగొట్టి, అల్ప సంఖ్యాకులలో విశ్వాసం కలిగించాలంటే పంజాబును విభజించాలి. హిందువులు, శిక్కులు, క్రైస్తవులు హరిజనులు మొదలైన మహమ్మదీయేతర ప్రజలు అధికంగా ఉన్న ప్రాంతాలను పంజాబునుంచి విడదియ్యాలి. ఆ విధంగా జరిపేటందుకై ముందుగా రాష్ట్రంలో రెండు మంత్రివర్గాలను ఏర్పాటు చేయాలి."

Microfilmed from photocopy

Roja Muthiah Research Library, 3rd Cross Road, C P T Campus, Taramani, Chennai - 600 113, India.

ప్రజాశక్తి

1947 ఏప్రియల్ 15 : మంగళవారం

గాజుల్లంక రైతులపై పోలీసుల కాల్పులు

పోలీసుల పన్నిపోటులకు, తుపాకి కాల్పులకు గాజుల్లంకరైతుల నాల్గు విందుప్రాణాలు బలిఅయ్యాయి. చనిపోయినవారిలో ఒక స్త్రీ, 18 ఏండ్ల యువకుడూ ఉన్నారు. తుపాకిగుండ్లకు గురియైన మరి వల్గురు రైతులు ప్రమాదావస్థలో గుంటూరు హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. జమీందారీ తొత్తులకు అండగావిలిచి పోలీసులు కాల్పులు కాల్చిన ఈ దారుణవార్త, రైతాంగాన్ని ఉడికించివేస్తోంది. ప్రతి స్వాతంత్ర్యప్రియునీ, ప్రతి ప్రజాతంత్రవాదినీ కదిలించివేస్తోంది.

"దున్నేవాడిదే భూమి", "పండించేవాడిదే ఫలం" అని గాంధీజీయే చెప్పారు. నెహ్రూ పారర్యాన జరిగిన ఆశియా మహాసభలో వివిధ దేశనాయకులు చేసిన ఉపదేశమూ ఇదే. ఎన్నేండ్లనుండో కాంగ్రెసునాయకులు రైతులకు చేస్తూన్న వాగ్దానమూ ఇదే. ముఖ్యంగా కరాచీ తీర్మానంలోను, 1937 ఎన్నికల ప్రణాళికలోను, ఈమధ్య జరిగిన ఎన్నికలలోను రైతులకు చూపించిన ఆశ కూడా ఇదే.

కాని మంత్రివర్గపులరిష్ఠించిన తరువాత ఆచరణలో ఇది జరగడంలేదు. ఎక్కువ కూలీ అడిగినమ్మేలు చేస్తున్నందుకు కూలీలపై కాల్పులు; తమ భూములనాక్రమించి, తమ కష్టఫలితాన్ని దోచివేస్తున్న జమీందారుల దౌర్జన్యాలను తుదిముట్టించమంటే రైతులపై కాల్పులు!! పీనిత ప్రజలపక్షాన విలచి ప్రజాపీడకులు దుండగాలను ప్రతిఘటించడానికి ప్రజాసామాన్యంలో చైతన్యం లేకెత్తించిన 'పాప' ఫలానికి కార్మికసేవకులను, రైతుసేవకులను జైళ్ళలో కుక్కే "ప్రజారక్షణ" చట్టాలు!!! ఇదేనా కాంగ్రెస్ మంత్రులను గద్దెకెక్కించిన ప్రజాసామాన్యం కోరుకున్నది? ఇదేనా కాంగ్రెసు ప్రజాసామాన్యం తమనాయకులనుండి ఆశించింది?

గత ఏపిమిది నెలలుగా గాజుల్లంక మెరకలైన లంకల రైతులు తమభూమిని చల్లపల్లి జమీందారు కాజేయకుండా ప్రతిఘటిస్తున్నారు. జమీందారు, స్థానికోద్యోగులను కూడగట్టుకొని, పోలీసుల అండతో తన తొత్తుల నాయకత్వాన రౌడీమూకలను గాజుల్లంకపైకి అనేకసార్లు పంపారు. వారి దురాక్రమణను గాజుల్లంక రైతులు, వీర మరణం చెందిన వియ్యమ్మ నాయకత్వాన గాజుల్లంక స్త్రీలు, ప్రతిఘటిస్తూ వచ్చారు. తాము పుట్టిపెరిగిన గడ్డను, తర తరాలుగా తాము సేద్యం చేస్తున్న భూమిని విడనాడమని గాజుల్లంక రైతులు వట్టిదంతో విలబడ్డారు. జమీందారీతొత్తుల ఆటలు సాగకుండా చేశారు. చివరకు తమ హక్కును విలబెట్టుకొంటూనే ఈవీరయోధులు మరణం చెందారు.

జమీందారీ విధానం కూకటివ్రేళ్ళతోసహా పెకలించివేయవలసిన తక్షణ అవసరాన్ని కాంగ్రెసుమంత్రివర్గానికి ఈ ఘటన తిరిగి జ్ఞప్తికి తెస్తోంది.

గాజుల్లంక మెరకలైన రైతుల హక్కులు న్యాయమేనని, స్థానికాధికారులు జమీందార్ల పక్షం వహిస్తున్నారని ఇదివరకు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు రంగా తెలియజేశారు. రాష్ట్ర కాంగ్రెసు సంఘం కూడ ఒక తీర్మానం చేసింది. మాజీ ప్రజాప్రతినిధులకు కాంగ్రెసు ప్రముఖులు, కాంగ్రెసు రైతుపెద్దలూ రాయదానం చెప్పారు. రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుల ఈ విషయమై చేసిన ప్రకటన మరొచోట ఇస్తున్నాము. ఇవన్నీ గమనించినవారికి గాజుల్లంకరైతులదే న్యాయమనీ హక్కనీ వేరే చెప్పవలసిన పనిలేదు.

కాంగ్రెస్ - కమ్యూనిస్టు అనే భేదంలేక గాజుల్లంక మెరకలగల లంకరైతులు భూమి హక్కు కు అందరూ వత్తాసుగా వున్నారు. జమీందారు దురాక్రమణ బుద్ధిని గర్హిస్తున్నారు. అతని దురాగతాలను ఖండిస్తున్నారు.

ఇలాంటి సమయంలో కాంగ్రెస్ మంత్రి వర్గం చేయవలసిన పనియేమిటి? ...

రు 1కి తవ్వెడు బియ్యం కొనలేక పస్తులపాలైన ప్రజానీకం

తెలుగు జిల్లాలలో తిండికొరత

ఒంగోలు, ఏప్రిల్, 11

ఈ సంవత్సరం ఒంగోలు తాలూకాలో పంటలు పలించలేదు. తిండిగింజలు, పశుగ్రాసం కొరత విపరీతంగా ఏర్పడింది. దీనికితోడు రేషన్ డిపోలకు ఆరువారాలనుంచి బియ్యంగాని, మిశ్రమ ధాన్యాలుగాని సప్లయి లేదు. తాలూకాలో 40 దాకా చెరువులు గలవు. ఈ చెరువులక్రింద మాగాణికూడ నీరు చాలనందున పండే అవకాశాలు లేవు. దొరవాగాకు బాగా పండనందున బేసుకు రు 1000 లు వరకు మైనంపాడు, త్రోవగుంట, ఏడుగుండ్లపాడు ప్రాంతాల్లో నష్టము వచ్చును. వేదుళనగలాంటి యితర వ్యాపార పంటలుగూడ పండనందున, అప్పులుగూడ రైతుకు గిట్టలేదు.

అమ్మనబ్రోలు ప్రాంతాల్లో, రు 100 కి నెల 1 కి రు 2-8-0 లు వడ్డీ రేటు గలదు. రైతు చేతిలో డబ్బు లేక శిస్తు చెల్లించుటకు, తిండిగింజలు, పశువుల మేత కొనుటకు అప్పు తెస్తున్నారు. వ్యవసాయకూలీలు, బీదరైతులు బ్లాక్ మార్కెటులో ఆహార ధాన్యం కొనలేని స్థితిలో వున్నారు. రూపాయికి రాగులు 6 సోలలు జొన్నలు 4 సోలలు, బియ్యం 2 సోలలు అమ్ముచున్నారు. వడ్లు బస్తా 13 రు 31-8-0 అమ్ముచున్నవి.

వంతనూతలపాడు, వెలంపల్లి ఫిర్కాల్లో డబ్బు ఉండికూడ గింజలేక వ్యవసాయ కూలీలు, బీదరైతులు పస్తులుంటున్నారంటే అతిశయోక్తి గాదు. త్వరలో గ్రామాల్లో అరాచక పరిస్థితులు ఏర్పడు సూచనలుగలవు. గాన ప్రభుత్వం వెంటనే ఆహార కమిటీల ద్వారా మెట్ట ప్రాంతాల్లో ధనిక రైతులవద్ద నున్న మిగులు ధాన్యాన్ని రేషన్ డిపోలకు సప్లయి చేయించాలి. బియ్యంగూడ త్వరలో సప్లయిచేసి కరువు ప్రమాదాన్నుండి ప్రజలను రక్షించాలి. దూర ప్రాంతాలనుండి వరిగడ్డి తెప్పుకొనుటకు వాగన్లనుకూడ ప్రభుత్వం సప్లయి చేయాలని ఒంగోలు తాలూకా కమ్యూనిస్టు కమిటీ ప్రకటిస్తోంది.

ధాన్యం సప్లయికావడంలేదు. ప్రజలు అల్లాడిపోతున్నారు. ప్రొద్దుగూకులూ చెమటోడ్చి పని చేసే కూలీజనమంతా సాయంత్రంకాగానే డబ్బులు పట్టుకొని, నాలుగైదు మైళ్ళ దూరంలో వున్న ఇతర గ్రామాలకెళ్ళి బియ్యం తెచ్చుకుంటున్నారు. అక్కడనైనా రూపాయికి 1½ తవ్వెడు కంటె ఎక్కువ యివ్వడంలేదు. ఇంత కష్టపడి తెచ్చుకుంటే ఒక్కపూటకైనా రావు. అంతదూరంపోయి తెచ్చుకోలేని వాండ్లంతా అన్నాతికి పస్తులుపడుకొని, మర్నాడు జొన్నచిక్కెనదొక్కలతోవనులకు వెళ్తున్నారు. కొందరు ఒక్కపూట మాత్రమే ఇన్ని గంజినీళ్ళు త్రాగి రెండవ పూట గెనుసుగడ్డలు వండుకొని తింటున్నారు. ఇటీవల రాఘవేంద్రరావుగారు ఈ గ్రామం వచ్చినప్పుడు స్థానిక కాంగ్రెస్-కమ్యూనిస్టునాయకులు కలుసుకొని ఆహార పరిస్థితిని వివరించగా, వెంటనే అవసరాలకు సరిపోయే ధాన్యం పంపుతానని వాగ్దానం చేశారు. కాని తీరా రెండువారాల క్రిందట వంద బస్తాలు మాత్రమే వచ్చినవి. ఒక్కపూటలోనే పంపకం అయినవి. వెనుకబడ్డవారికి ఒక్క గింజ కూడా చిక్కలేదు. ప్రజలలో విసుగు, తీరావహం బాగా వ్యాపిస్తున్నది. ఇచ్చటి ఆహారకమిటీ బాధ్యతతో పని చేస్తున్నట్లు కనుపించదు. అధికారులు దీను కుట్టినట్లయినాలేదు. వడ్లబస్తా రు. 30 లు దాకా అమ్ముతున్నది. ప్రభుత్వం వెంటనే పిదలి అధికారుల అవకతవకలను పరిశీలించాలి, ఆహారకమిటీని ప్రజాసేవకులతో పునర్నిర్మించాలి, స్థానికావసరాలకు సరిపోయే ఆహారధాన్యాలను సప్లయిచేయించాలని యద్దనపూడి రామలింగయ్యగారు వ్రాస్తున్నారు.

రెండుమాసాలనుండి రేషన్లు లేవు

మొంద్రాయి, ఏప్రిల్ 10

మొంద్రాయి గ్రామ ఆహారకమిటీ కార్యదర్శి బి. ముకుందరావుగారిలా వ్రాస్తున్నారు:

గుంటూరుతాలూకా మొంద్రాయి యేరియా గ్రామాల రేషన్ షాపులకు సుమారు రెండు మాసాలనుండి ధాన్యము సప్లయిలేక ప్రజలు పస్తులుపడుతున్నారు. బ్లాకు మార్కెట్లో రూపాయకు 10గిద్దలబియ్యం అమ్ముతున్నారు. పల్లపుప్రాంతాలనుండి వడ్లబస్తాలు లారీలలో తెప్పించి, కొంతమంది బ్లాకుమార్కెటుదార్లు బస్తా 1 కి ధాన్యం 27-0-0 చొప్పున అమ్ముచున్నారు. ప్రజలు పల్లపు ప్రాంతాలకు వలసవెళ్ళుటకు ప్రయత్నాలుచేయుచున్నారు. వెంటనే ప్రభుత్వము ధాన్యసేకరణ చేయించి ప్రజలకు సప్లయ చేయించగలందులకు కోరుచున్నాము.

బాపట్లతాలూకాలో రు 1కి 1¼ తవ్వెడు బియ్యం

పర్చూరు, ఏప్రిల్ 10

బాపట్లతాలూకా పర్చూరు ఏరియాలో సుమారు 6 వారాలనుండి రేషన్ షాపులకు ...

రేపల్లె తాలూకాలో నిర్బంధ ధాన్య సేకరణ

కలెక్టరుకు రిజర్వుపోలీసుసాయం

గుంటపల్లి, ఏప్రిల్ 11

చిన్నరేపల్లెతాలూకా గుంటపల్లి గ్రామంలో ధాన్యసేకరణకు జిల్లా కలెక్టరు - జిల్లాసప్లయి ఆఫీసరు, తాలూకా సప్లయి ఆఫీసరు, రేపల్లెతాలూకా రెవెన్యూ ఆఫీసర్లు, రేపల్లెసర్కిల్ పోలీసులు, 20 మంది రిజర్వు పోలీసులూ, సర్కిల్ ఇన్ స్పెక్టరు డిప్యూటీ సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు (తెనాలి)తో వచ్చిరైతులు లేకుండానే 6 పుట్లకోసి దాదాపు 700 బస్తాలు కాటావేయించి తీసుకెళ్లారు. ఈ ధాన్యానికి రు 10 లు చొప్పుననే రేటు ఇస్తామంటున్నారు. మిగతారైతులు ప్యాక్టరీవాళ్ళకు ఇస్తామని చెప్పారు. 4 రోజులలో తోలకపోతే మరలవచ్చి 10-0-0 చొప్పుననే ఇప్పిస్తామన్నారు.

ధాన్యసేకరణకు వచ్చిన జిల్లాకలెక్టరును రైతులు మాకు కావలసిన తీవరాపులకవస్తువు ఇచ్చిందులో కొంతైనా ఇవ్వాలని కోరారు. ... కోరినందుకు ...

ఉత్పత్తి కొనుగోలు సంఘాలు సంస్కరించాలేకాని రద్దుచేయరాదని

పశ్చిమగోదావరిజిల్లా రైతుసంఘ తీర్మానం

ఏలూరు, ఏప్రిల్ 11

ఈనెల 8 వ తేదీని పశ్చిమగోదావరిజిల్లా రైతుసంఘ సర్వసభ్య సమావేశం గొరిపర్లలో కామ్రేడ్ యాళ్ళబంది పోలిశెట్టి అధ్యక్షతనుజరిగింది. నూతనసంవత్సరమునకు కామ్రేడ్ పోలిశెట్టి అధ్యక్షులుగాను, కామ్రేడ్ కలిదిండి సుబ్రహ్మణ్యం ప్రధాన కార్యదర్శిగాను ఎన్నుకోబడిరి. మరో 13 గురితో కార్య నిర్వాహకవర్గము ఏర్పడింది. నేటి ప్రధాన సమస్యలు చర్చించి యీ క్రింది తీర్మానాలు చేశారు.

ఉత్పత్తి కొనుగోలు సంఘాలు ప్రజలకు చాల అవసరం. వీటి స్థాపనలో చాలా లోపాలు జరిగాయి. ఆ లోపాలను సరిదిద్ది వీటిని ప్రజల కుపయోగపడే ప్రజాసంఘాలుగా తయారుచేయాలి. లోపాలున్నాయని సంఘాలను ఎత్తివేయకూడదు. ప్రభుత్వం లోపాలను సంస్కరించలేక సంఘాలను ఎత్తివేయడం రోగానికి మందువేయక రోగిని చంపడమే అవుతుంది. షావుకార్లకు, మిల్లు యజమానులకు దొంగదారి అవుతుంది. కాన సంఘాలను ఎత్తివేయక యీ క్రింది విధముగా సంస్కరించాలి.

(1) షేరు 25 నుండి 5 కి తగ్గించాలి.

(2) నిర్బంధ షేర్ల వసూలు మానాలి.

(3) నామినేటుచేయబడినడైరెక్టర్లనురద్దుచేసి సింగిల్ ట్రాన్స్ఫరబుల్ ఎన్నికమీద వెంటనే క్రొత్త బోర్డులను ఏర్పాటుచేయాలి.

(4) ఇవిరైతులనుండి ఎక్కువ లాభాలు గుంజే వర్తక సంఘాలుగా పనిచేయకూడదు. తక్కువ ఖర్చులతో రైతులకు ఎక్కువ లాభాలు కలగజేసే ప్రజా సంఘాలుగా పనిచేయాలి.

(5) జీవితావసరవస్తువులను సంఘాల ద్వారా న్యాయమైన కంట్రోలు రేట్లకు ప్రజలకందజేయాలి.

(6) వరోక్షంగా రైతుల పీడిస్తున్న మిల్లర్లను తొలగించి మిల్లులను సంఘాలే నడపాలని సభలో తీర్మానించారు.

జిల్లాలో కానూరు, పెండ్యాల, కలవలపల్లి పెద్దాపురం, పోతుమారు రైతులపై జమీందార్ల మోతుసాదార్లు, చేసేదురాక్రమణలను దౌర్జన్యాన్ని సమర్థించి ప్రజాప్రభుత్వం జమీందార్ల తరపున విలబడి న్యాయంకోరుతు పోరాడే రైతులపై 144, 145 సెక్షన్లను ప్రయోగించి కేసులు పెట్టడం చాల అన్యాయమనియూ, వెంటనే సెక్షన్లను ఉపసంహరించుకొని రైతులకు న్యాయం కలుగచేయమనీ, జమీందారీలను రద్దుచేస్తూ వెంటనే చట్టం చేయాలని కాంగ్రెసు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ధాన్యానికి పురివద్ద బస్తా 13 రు 11 లు కనీసధరగా నిర్ణయించాలనీ, రైతులకు కావలసిన వస్తువులను కంట్రోలురేట్లకు సప్లయిచేయడంద్వారా ధాన్యసేకరణ సాగించాలే కాని నిర్బంధధాన్యసేకరణ కూడదనీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కౌలుదార్లకు భూమిహక్కు కలిగిస్తూ పంటలో ¾ వంతు కౌలుదారులుగా నిర్ణయించి చట్టంచేయాలనీ. ప్రజారక్షణ చట్టం రద్దుచేసి అరెస్టయిన నాయకులను విడుదల చేయాలని కోరారు.

కొల్లేటి ముంపు నివారణస్కీము, రామపాదసాగరం ప్రాజక్టు, జిల్లాలోని యితర మురుగు వనరులు, నీటివసతులు వెంటనే ప్రారంభించి పూర్తిచేయాలని కోరారు. వాయునుగూడెం భూస్వామి గారపాటి చిన వెంకయ్య దురంతాలకు గురియై మరణించిన కామ్రేడ్ రాజారామమోహన్ కుటుంబానికి సానుభూతి తెలుపుతూ తీర్మానించారు.

కృష్ణాజిల్లాలో తిండి కొరత

దీటుకూరు, ఏప్రిల్ 8

తిరువూరు తాలూకా దీటుకూరు గ్రామం రేషన్ షాపులో బియ్యం, జొన్నలు వగైరా ధాన్యం లభించుటలేదు. బీదప్రజలు వాన యిబ్బందులుపడుచున్నారు. నెలరోజులనుండి ప్రజలుపడుఅవస్థ యింతంతగాదు. రూపాయకు మానెడు బియ్యం 2మానికల జొన్నలుదొరుకుటకష్టమగుచున్నది. వెంటనే తాలూకా జిల్లా ఆహార కమిటీలవారున్నూ, పైఅధికారులు శ్రద్ధవహించి బ్లాక్ మార్కెట్ల వరికట్టి రేషన్ షాపుకు ధాన్యం సప్లయిచేయని ఎడల చాలా క్లిష్టపరిస్థితులేర్పడగలవు. మధ్యరకం వారియొక్క కూలీలయొక్క స్థితి దారుణంగా వుంది.

ముంగండలో తిండి కొరత

ముంగండ, ఏప్రిల్ 11

ముంగండ, చుట్టుప్రక్కల గ్రామాలలో రేషనింగు డిపోలలో బియ్యంలేక ప్రజలు దాలాబాధలు పడుచున్నారు. ధాన్యం బాగా పండే ప్రాంతాలలోకూడ యీ విధంగా డిపోలలో బియ్యం లేకపోవటం క్షమించరానివిషయం. వి. సి. సి. స్తోక్కుగాని, విర్కాసప్లయి ఆఫీసర్లుగాని తగినంత శ్రద్ధతీసుకుంటున్నట్లు లేదు. అప్పుడే ఇవి మూడవసారి బియ్యం లేకపోవటం. అధికార్లు వెంటనే తగినచర్య తీసుకొని అందరికీ బియ్యం అందేలా చెయ్యాలని కోరుతూ కొత్తపేట తాలూకా రైతుసంఘ అధ్యక్షుడు యం. సూర్యనారాయణగారు వ్రాస్తున్నారు.

రామచంద్రపురం తాలూకా రైతుసభ

ఏప్రిల్ 21, 22 వ ఏడిదలో

ప్రజల ఆందోళన ఫలించింది

సంగంజాగర్లమూడిలో

సంగంజాగర్లమూడి, ఏప్రిల్ 10

తెనాలితాలూకా సంగం జాగర్లమూడిలో ఉత్పత్తి కొనుగోలుదారుల సహకారసంఘ డైరెక్టర్ల సమావేశం నిన్న జరిగింది. కలెక్టరును ఆహ్వానించారు. గ్రామంలో మూడు రేషన్ డిపోలున్నాయి. ఒకదాంట్లో నాల్గు రోజుల నుండీ, మరో డిపోలో రెండు వారాల నుండి బియ్యం లేవు. 4 లేక 5 వందలమంది స్త్రీ పురుషులు సమీకరించారు. కలెక్టరు రాకకై వుదయం 10 గంటలనుండి సాయంత్రం 3½ గంటల వరకూ మండుటెండలో వేచియున్నారు. కాని రాలేదు. డైరెక్టర్ల సమావేశం కాగానే పరిస్థితులను చెప్పి, బియ్యం కావాలని కోరారు. గ్రామ సహకారసంఘ అధ్యక్షులవారి సంఘం తాలూకు 85 బస్తాల బియ్యాన్ని రేషన్ డిపోలకు అమ్మటానికి అర్డరు యిచ్చారు. ప్రజలంతోర్మ్య వెల్గింది.

పశ్చిమ గోదావరిజిల్లా యువజన మహాసభ

దావేపల్లిగూడెంలో

ఏప్రిల్ 14, 15, 16, 17 తేదీలలో జరుగుతుంది. ప్రతిరోజు వుదయం, రాత్రి వివిధ ఆటలు జరుగును. 16 రాత్రి వివిధ తాలూకాలమధ్య వైజ్ఞానిక పోటీలు, ఏకాంకనాటిక పోటీలు వుండును. 17 రాత్రి అంబికా చక్రవర్తి వుపన్యాసం, విచిత్ర వేషాలు, అల్లూరు సీతారామరాజు బుర్రకథ వుంటాయి.

రాజోలుతాలూకా

యువజన మహాసభ

రాజోలుతాలూకా యువజన మహాసభ యీ నెల 18, 19 తేదీలలో మల్కిపురంలో జరుగుతుంది. శ్రీ అంబికాచక్రవర్తిగారు ...

గాజుల్లంక రైతులపై కాల్పులు

రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుని నిరసన

బెజవాడ, ఏప్రిల్, 12

ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి వెంకటసుబ్బయ్యగారు క్రింది ప్రకటన చేశారు:

కాల్పులమూలంగా 3గురు పురుషులు ఒక స్త్రీ మరణించెననియు అనేకమంది అమాయకులైన రైతులకు తీవ్రగాయములు తగిలిననవియు ఈరోజున అధికులు తెలియజేసిరి.

గాజుల్లంక అనే గ్రామములో ఈ వందర్షణలు జరిగెను. సుమారు 8 మాసముల నుండి ఈ గ్రామములోని రైతులకు జమీందారుకు భూములను గురించి ఘర్షణలు జరుగుచుండెను. ఇట్టి సమయములో జమీందారు అమాయకులైన రైతాంగం మీద అక్రమ కేసులు బనాయించి, వారిని అనేక కష్టముల పాలు చేయుచుండెను. ఇట్టి తరుణములో గూడ అధికారవర్గమువారు ఏలాంటి సహాయము రైతులకు చేయకున్నారు. లంక గ్రామములన్నిటిలోను రైతుల న్యాయమైన హక్కులను గుర్తింపకున్నారు. అధికాహార వుత్పత్తి కావలసిన ఈ సమయములో కొన్ని వేల ఎకరములు బీడులుగా ఉంచబడినవి. రైతులకూ జమీందారుకూగాదావున్నభూములలో 145 సెక్షన్ క్రింద పంటలు పండించే అధికారము రైతులకు ఇట్టి సమయములో గూడ ఇవ్వలేక పోయినది. రైతురక్షణ చట్టము ప్రకారము, రైతులను భూముల నుండి బయటకు వెళ్ళగొట్టరాదని జమీందార్లున్నూ, రైతులు భూములను వదలగూడదనియు పట్టుదలతో ముందుకు వచ్చిన దీనికితోడు తెలియుచున్నది. ఈ చట్టము ప్రకారము అధికారవర్గం రైతులను బలపరచుటకు బదులు జమీందారీవర్గమును బలపరచుచున్నట్లు ఇంతవరకు అర్థమగుచున్నది. రైతాంగమునకు న్యాయమైన హక్కులను గుర్తించి రాజీపరిష్కారమార్గమునకు జమీందార్లు వ్యతిరేకముగా మున్నారు. ఉభయపక్షముల వారికి గౌరవప్రదమైన పరిష్కారమార్గము చూడకపోతే ఇట్టి సంఘర్షణలు ఇంకెన్నింటికి రైతాంగం గురికావలసియున్నదో తెలియకున్నది. ప్రజా ప్రభుత్వ హయాములో కూడ ఇట్టి సంఘర్షణలకు తావు ఇచ్చు చర్యలు అవుచేయుటకు తగిన చర్యలు తీసుకొనకుండుట శోచనీయము. ఈ విధంగా ఇరుపక్షములవారికి కక్షలు పెరిగి రైతాంగములో, ప్రజలలో ప్రభుత్వముమీద అసంతృప్తి ఏర్పడుచున్నది. ఇట్టి సంఘర్షణలు ప్రజా ప్రభుత్వ సమయంలోగూడ పరిష్కరము కాకుండుట ప్రభుత్వముయొక్క బలహీనతను వెల్లడించుచున్నది. ఇప్పటికైనా ప్రభుత్వము ఇట్టి క్లిష్టపరిస్థితులలో తగుచర్య తీసుకొని రైతులకు రక్షణ ఇచ్చి, ఇకముందు ఇట్టి సంఘర్షణలు ఏమియు జరుగకుండ చూడవలసిన అవసరము.

గతాలను మనం చూస్తూ వూరుకొనరాదు. దీన్ని వెంటనే ఖండించిఆందోళనచేసిప్రభుత్వం పోలీసులను అదుపులో పెట్టేలాగు చూడాలి.

కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పోలీసు కాల్పులను గురించి విచారించుటకు ప్రజలతో కూడిన అనధికార కమిటీని యేర్పరచి బహిరంగ విచారణ జరపాలని కోరుతూన్నాను.

జిల్లా రైతుసంఘ అధ్యక్షుని ప్రకటన

బెజవాడ, ఏప్రిల్ 13

కృష్ణాజిల్లా రైతుసంఘ అధ్యక్షులు అమ్మనబ్రోలు సీతారామారావుగారు యిలా ప్రకటిస్తున్నారు:

10-4-47 అర్ధరాత్రి జమీందారీ రౌడీలు, పోలీసులు గాజుల్లంక రైతులపైన విచ్చలవిడిగా తుపాకులు కాల్చారు. నలుగురు మరణించారు. ఇంకా నలుగురు హాస్పిటల్లో ప్రమాదస్థితిలో వున్నారు.

ఈ హత్యలకు కారణమైన పోలీసు వుద్యోగులను వెంటనే పనిమంది తొలగించి అనధికార విచారణ జరపాలి. రిజర్వుదళాలను అక్కడనుండి తొలగించాలి. ఈ కోర్కెలు నెరవేరేవరకు జిల్లా రైతాంగం ఎడతెరిపిలేని ఆందోళన చేయాలి.

ఈ పోరాటం చాలాకాలంనుంచి జరుగుతున్నది. రైతులపోరాటం న్యాయమైనది అయినా జమీందారు ప్రభుత్వపు అండతో దురాగతాలు చేస్తున్నాడనేది రుజువుఅయింది. కాంగ్రెసు నాయకులు, కిసాన్ కాంగ్రెసు నాయకులు ప్రకటనలు యిచ్చారు. అయినా కాంగ్రెసు ప్రభుత్వ దమననీతిని అండగా తీసుకొని జమీందార్లు ఆంధ్ర రైతాంగంమీద చేసిన సవాలు యిది. ఇది కేవలం చల్లపల్లి ఎస్టేటుకుమాత్రమే పంబంధించినది కాదు. జిల్లా జమీలన్నిటికి రైతాంగమంతటికి సంబంధించిన విషయం.

జిల్లాలోని ప్రతిగ్రామసంఘం నేటినుంచి అవమ్మతిసభలు జరపాలి. 20-4-47న వీరమరణం పొందిన రైతుసోదరుల సానుభూతి తెలుపుతూ బ్రహ్మాండమైన ఊరేగింపులూ సభలూ జరపాలి.

ఆ రైతువీరుల ఆశయమైన జమీందారీ విధానం రద్దగువరకు ఎడతెగని ఆందోళన చేసి యేఆశయముకొరకు అసువులు బలి అయ్యేరో దానిని సాధించి తీరుతామని ప్రతిన తీసుకోవాలి.

రాష్ట్ర మహిళాసంఘ అధ్యక్షురాలి ప్రకటన

బెజవాడ, ఏప్రియల్ 13

ఆంధ్రరాష్ట్ర మహిళాసంఘ అధ్యక్షురాలు డా. కొమర్రాజు అచ్చమాంబగారు యిలా ప్రకటిస్తున్నారు.

చల్లపల్లి జమీందారుయొక్క విరంకుశ దౌర్జన్య పాలనక్రింద అణిగిపోతున్న గాజుల్లంక రైతాంగం పేల్చొని తీవితాధారమైన తమ భూమిని నిల్పుకోటానికి సంవత్సరం నుంచి పడుతున్న పాట్లు అందరూ చూస్తూనే వున్నారు.

మూడురోజుల క్రితం గాజుల్లంక రైతులు మామూలు ప్రకారం ఇండ్లు కప్పుకోటానికి రెల్లుగడ్డిని ఇండ్లకు కోసుకొని పోతుంటే జమీందారు రౌడీలు, రిజర్వు పోలీసులు చుట్టుముట్టడం జరిగింది. ఒక 40 సంవత్సరముల రైతు స్త్రీ ఇది అక్రమమని ధైర్యంగా పోలీసులను మొదిరించింది. యీ మహాద్రోహానికి ఆమెను పోలీసులు గొంతులోను, గుండెలో తమ బాయొనెట్లతో పొడిచి చంపారు. ఈ రాక్షసత్వాన్ని చూచి భరించలేక యెదుర్కొన్న రైతులను ఇష్టవచ్చినట్లు కాల్చారు.

ఈ ప్రకారం దేశరక్షణ చట్ట ఆధారం చేసుకొని పోలీసులు రెచ్చిపోయి మన ...

నందిగం సభలో ఖండన

పెదన, ఏప్రిల్ 11

బందరు తాలూకా నందిగంలో, విన్న జాతీయవార సందర్భంలో అంతెం లక్ష్మీపతి గార్ల అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. వి. యస్. దాసు, రాతినేని సూర్యప్రకాశరావుగార్లు జాతీయవారం ప్రాముఖ్యతను వివరిస్తూ ఉపన్యసించారు.

సభమధ్యలో గాజుల్లంక రైతులపై పోలీసులు తుపాకులు కాల్చారనీ, కొందరు చనిపోయారనీ వార్త వచ్చింది. ఈ వార్త సభలోవున్న మూడువేలమంది ప్రజలను ఉడికించివేసింది.

రైతులస్థితిని బాగుచేస్తామన్న వాగ్దానాలు పోయి, కాంగ్రెసు మంత్రులు జమీందార్ల పక్షంవహించి, తరతరాలనుండి భూమిని సాగుచేస్తున్న గాజుల్లంక రైతులను బలంగంతో భూములనుండి తొలగించడమే గాక, రైతులను పోలీసు తుపాకులకు బలి చేయడాన్ని తీవ్రంగానిరసి-చారు కాల్పులకు బాధ్యులను బహిరంగ విచారణ జరిపించాలని సభలో తీర్మానించారు. ఇకనైనా తమ్ము వదవుల్లోకి పంపిన రైతులను, జమీందారీ విధానం రద్దుచేసి, విముక్తి కలిగించాలని కాంగ్రెస్ మంత్రులను హెచ్చరించారు.

మరణించిన రైతువీరులకు జోహారు లర్పిస్తూ, వారి ఆదర్శాన్ని కొనసాగిస్తామని ప్రతిజ్ఞచేశారు. తరువాత (సీతారామరాజు ...

చిలకలూరిపేట కార్మికనాయకులకై పోలీసుల సోదాలు

నర్సరావుపేట, ఏప్రియల్ 11

ఈవేళ ఉదయం 11 గంటలకు చిలకలూరిపేట కార్మికనాయకులు కామ్రేడ్ సుబ్రహ్మణ్యం మొదలైనవారికోసం, 30 మంది పోలీసులు గోరంట్లవారిపాలెంలో సోదాలు చేశారు. ఎవ్వరూదొరకక నిరాశతో వచ్చినదారి పట్టారు.

చిలకలూరిపేట సమ్మె సందర్భంలోనే అరెస్టుచేయబడ్డ కామ్రేడ్స్ రత్తయ్య సిద్ధయ్య, మొదలైనవారు జామీనుపైన ఈ రోజు విడుదల చేయబడ్డారు.

రాజమండ్రి ప్రెస్సుల లాకౌటు విరమణ

మధ్యవర్తి నిర్ణయానికి కట్టుబడడానికి అంగీకారం

రాజమండ్రి ఏప్రిల్ 11

మార్చి 7 వ తేదీనుండి లాకౌటు చేస్తున్న రాజమండ్రి ప్రెస్ యజమానులు, విన్నటి నుండి లాకౌటు విరమించుకున్నారు. తొలగింపబడిన డి. సింహాద్రి అనే ప్రెస్ కార్మికుని పనిలో పెట్టుకొనడానికీ, లాకౌటు విరమించుకోవడానికీ, కార్మికుల కోర్కెల పమసరించి తాత్కాలికంగా జీతాలు యివ్వడానికి యజమానులు అంగీకరించారు.

(1) 15 రోజుల పండగ సెలవులు, (2) 30 రోజుల సిక్కు, క్యాజువల్ సెలవులు, (3) రెండుజతల దుస్తులు, (4) రు. 21 ల కరువుభత్యం, (5) దుర్-3యింక్రిమెంటు (6) పనికాలం 8 గంటల్లో ఆరగంట విశ్రాంతి, (7) లాకౌటు రోజుల జీతం (8) ఫ్యాక్టరీఆక్టు వర్తింపచేయడం మొదలయిన కోర్కెలను మధ్యవర్తి పరిష్కారానికి విడిచిపెట్టుటకు యిరుపక్షాలవారు అంగీకరించారు. లేబరు కమీషనరును పరిష్కర్తగా కోరడానికి అంగీకరించబడింది.

సవరణ

ఏప్రిల్ 1 వ తేదీ 'ప్రజాశక్తి'లో చిలకలూరిపేటకు సంబంధించిన వార్తలో, ముర్కిపూడి సత్యనారాయణాచారి, అన్న పేరుకు బదులు, మునసబు అనంతాచార్యులు అని సవరించుకోవాలి.

కాజగ్రామంలో పోలీసునిర్బంధాలు

ప్రజారక్షణ చట్టం క్రింద రైతుల అరెస్టు

కాజ, ఏప్రిల్ 10

లోగడ కాజగ్రామంలో సాముదాయక భూములను జమీందారు, అమ్మజూపటం దానిపై ప్రజలు ఎదుర్కోవటం, అందుపై ఆ భూమికి 144 వ సెక్షన్ జమీందారు ఇప్పించటం, 5 గురు రైతువర్కర్లను గ్రామంలో ఉండకూడదని నిషేధించటం, 15 మందిమీద బైండోవరు కేసులు పెట్టడం పాఠకులకు తెలిసినవిషయమే.

అప్పటినుంచి వ్యతిరేకులు (జమీందారు ముఠా) ప్రజాఐక్యతను చూచి భయపడి పూరుకున్నారు.

"ప్రజారక్షణ ఆర్డినెన్సు" వచ్చాక తాలూకాలో నిర్బంధాలు, కేసులు ఎక్కువయ్యాయి. జమీందారు ముఠాకు పోలీసు మద్దతు ఎక్కువయింది.

కాజ కాపురస్తులు కామ్రేడ్ కొనగళ్ళ గణపతి నిర్బంధింపబడ్డారు. కామ్రేడ్ తాతా తాతయ్య జ్వరంతో మూలబడ్డారు.

పెదప్రోలు కోడూరులలో పోలీసు నిర్బంధాలు ఎక్కువయ్యాయి. "ప్రజారక్షణచట్టం చాల వేగంగా పనిచేస్తోంది. ఈ అవకాశాన్ని చూసుకొని జమీందారు ముఠా మరల తల యెత్తింది.

తమ పూర్వ పెత్తనాన్ని విలబెట్టుకో చూచి 5-4-47 వ తేదీన బయలుదేరి జమీందారు ముఠా తగాదా చేసువద్దకు వెళ్ళి గట్లు తీయ ప్రారంభించారు.

భూమిపైకి వెళ్ళేముందే గ్రామ పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు (జమీందారు తొత్తు) తమపైకి అనవసరంగా కమ్యూనిస్టులు దండెత్తివస్తున్నారని డి. ఎస్. పి. కి రిపోర్టు చేశాడు.

6 వ తేదీన గ్రామస్తులు బయలుదేరి తమ న్యాయమైన హక్కును విలబెట్టుకోడానికి ఆ సాముదాయక భూమివద్దకు వెళ్ళి పెట్టిన గట్టును తీసివేశారు.

7 వ తేదీన జమీందారు ముఠా మరల రెట్టింపు బలంతో బయలుదేరి దమ్ముటుంటే వచ్చేవారెవరైనా వుంటే రండని రెచ్చగొడుతూ చేసువద్దకు వెళ్ళి మరల గట్టు పెట్టటం ప్రారంభించారు.

దానితో గ్రామస్తులు వుద్రేకపూరితులై రజక, గౌడ, కూలీ, పద్మశాలి వగైరా కులస్తులందరూ కలిసి అన్ని వంతూ ఆ చేసువద్దకు వెళ్ళి గట్లు పెట్టకుండా జమీందారు ముఠానుప్రతిఘటించి విరిచారు. జమీందారు ముఠా ఏమీ చేయలేక పోయింది.

దానిపై గ్రామాధికారి గ్రామంలో తగాదాలు వచ్చేటట్లున్నాయని పోలీసుకు రిపోర్టు చేశాడు.

8 వ తేదీ రాత్రి డి. వై. యస్. పి. సబిన్ స్పెక్టర్లు, 30 మంది రిజర్వు పోలీసులు కాజ వచ్చారు. డి. వై. యస్. పి. గ్రామ పెద్దలను విచారించగా ఆభూమిపై జమీందారుకు హక్కు లేదని ఆది గ్రామస్తుల భూమేనని గట్టిగా చెప్పారు. తమవద్ద భూమి కొన్నామనిచెప్పే రైతులను గుడు కొన్నట్టు రికార్డు చూపించమనగా తమవద్ద రశీదు (దబ్బిచ్చినట్లు) మాత్రమే వున్నాదాదు. డి. వై. యస్. పి. సామూహిక భూమేనని నమ్మాడు.

పిటీషను పెట్టిన పంచాయితీబోర్డు ప్రెసిడెంటుపై అనవసరంగా పోలీసును పిలిపించినందుకు మండిపడ్డాడు.

9-5-47 న రాత్రి సబిన్ స్పెక్టరు మంది పోలీసులను, జమీందారు ముఠాను వెంటబెట్టుకొని గొన్నూరు షణ్ముఖం పేకేటి వెంకటేశ్వర్లు వగైరా 7 గురు రైతులను అరెస్టుచేశారు.

జమీందారుముఠా ఇంటింటికి తిరిగి ఇష్టమున్న 80 మంది వ్యక్తులను అరెస్టుచేయించాలని చూస్తున్నారు.

ఒకరైతు, ఎందుకీ విధంగా అరెస్టు చేస్తున్నారని అడుగగా "మీరంతా కమ్యూనిస్టులు కాబట్టి అరెస్టు చేస్తున్నాము" అని సబిన్ స్పెక్టరు చెప్పాడు. ముఖ్యులైన వి. కృష్ణారెడ్డి, యడ్ల రామిరెడ్డి, తాతా తాతయ్యగార్లను పోలీసుస్టేషనులో పెడితే తక్కినవారందరినీ జామీనుమీద వదులుతానని సబిన్ స్పెక్టరు చెప్పాడు.

డి. వై. యస్. పి, జమీందారు ముఠా అక్రమమని ప్రజలయెదుట చెప్పాడు. కాని సబిన్ స్పెక్టరు జమీందారీ వ్యతిరేకులందరినీ కమ్యూనిస్టులనే పేరుతో అరెస్టు చేయడానికి ప్రయత్నిస్తున్నాడు. పై అధికారుల సంహాయంతోనే ఈ విధానం అవలంబింపబడుతున్నట్లు తెలుస్తోంది.

రైల్వే కార్మికుల జీతాల కమిషన్ అడ్జూడికేటరు రిపోర్టులను వెంటనే ప్రకటించాలి

ఆంధ్రరాష్ట్ర ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ప్రకటన

బెజవాడ, ఏప్రిల్ 11

ఆంధ్రరాష్ట్ర ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఇలా ప్రకటిస్తోంది:

కేంద్ర శాసనసభలో గురుస్వామిగారు ఇండియన్ రైల్వేల చట్టానికి (1890) సవరణగా రైల్వే కార్మికులందరికీ రోజుకు 8, వారానికి 48 గంటలపని, అందరికీ 24 గంటల వారాంతపు సెలవు యివ్వాలనే బిల్లును ప్రవేశపెట్టారు.

ఇదే సమస్యలను గురించి అడ్జూడికేటరు విచారణ జరుపుతున్నాడనీ, ఆతని రిపోర్టు ప్రకటించబడిన తరువాతనే యీ బిల్లును ప్రవేశపెట్టవచ్చునని, ప్రస్తుతం దీనిని ఉపసంహరించుకొనవలసిందనీ, అర్థికసభ్యులైన జాన్ మత్తయి గురుస్వామిని కోరారు.

దీనినిబట్టి 8 గంటల పనిని అందరికీ పెట్టాలనేవుద్దేశం ప్రభుత్వానికి లేదనేది స్పష్టపడుతున్నది. ప్రభుత్వ పక్షాలైన కాంగ్రెసు లీగు పార్టీలు యీ బిల్లును చర్చకు రానివ్వకుండుకు ఇష్టపడకపోవటమే కాకుండా కాంగ్రెస్ పార్టీకి చెందిన అనంతశయనం అయ్యంగారు జీతాలకమిషన్ రిపోర్టుపై సెలెక్టుకమిటీ తన రిపోర్టును కేంద్ర శాసనసభలో ప్రవేశపెట్టేందుకు ఆగస్టు 31 వరకు-కాలవ్యవధిని పొడుగించవలసినదన్ని ఈ లోపుగా అడ్జూడి... తుందని సూచించారు. కార్మిక సభ్యులు మినహా, మిగతా శాసనసభ అంతా ఈ సూచనను ఆమోదించింది.

లోగడ జీతాల కమిషన్ రిపోర్టు 1947 జనవరి 15 ప్రకటిస్తామన్నారు. మెల్లిగా దానిని మే 15 కి మార్చారు. ఇప్పుడు అగస్టు 31 కి నెట్టేశారు. ఈవిధంగా కాంగ్రెసు - లీగు సభ్యులయొక్క ప్రభుత్వం రిపోర్టులను ప్రకటించటంలో అమితకాలయాపనచేస్తూ రైల్వేకార్మికులలో పూర్తి అసంతృప్తిని రెచ్చగొడుతున్నది. పెట్టుబడిదార్లమీద విధించబడిన పన్నులను తగ్గించే వరకు కాంగ్రెసుపార్టీ అతిత్వరగా పనిచేస్తున్నది కాని రైల్వేకార్మికులు, వారి కోర్కెలు, యేమున్నపాలయితేనేమి అనే నిర్లక్ష్యాన్ని, కాంగ్రెసు లీగు పార్టీలు చూపెడుతున్నవి.

ఈ నిర్లక్ష్యవైఖరిని మానుకొని జీతాల కమిషన్ అడ్జూడికేషన్ రిపోర్టులను యెట్టి కాలయాపన లేకుండా వెంటనే ప్రకటించాలి. గురుస్వామియొక్క 8 గంటలపని చట్టాన్ని ఆమోదించాలి.

రైల్వేకార్మికులు వీరికి సహాయంగా మిగతా కార్మికులు, సభలు ఊరేగింపులు జరుపుతూ వీటికోసం కేంద్రప్రభుత్వంపై ...

గుంటూరుజిల్లా యువజన మహాసభ

పచ్చల తాడిపర్రులో

ఏప్రియల్ 16, 17, 18 తేదీలలో

పచ్చలతాడిపర్రు, ఏప్రిల్ 12

మహాసభ కార్యక్రమం చురుకుగా సాగిపోతుంది. తాడిపర్రులోను చుట్టుపట్ల గ్రామాలన్నింటిలో విరివిగా విరాళాలు ఇస్తున్నారు. మహిళలు బియ్యం విరివిగా ఇచ్చి వరకు తోడ్పడుతున్నారు. రైతులు 100 బండ్లతో ఇసుక తోలుతున్నారు. గ్రామప్రజలు అన్నివిధాల సభాకార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. కోడి రామమూర్తి గ్రౌండ్సులో ప్రత్యేకముగా ఆటలస్థలాలు నిర్మిస్తున్నారు. జిల్లాలో అన్ని ప్రాంతాల్లోని వర్కర్లు నిరంతరం తిరిగి మహాసభ కార్యక్రమం దిగ్విజయానికి ఉత్సాహంగా పనిచేస్తున్నారు. మహాసభకు 20 వేలమంది ప్రజలు వస్తారని అంచనాలు వేయబడ్డాయి. అన్ని తాలూకాలనుండి స్పోర్ట్సు టీములు విరివిగా పాల్గొంటున్నాయి. వైజ్ఞానిక పోటీల్లో యెక్కువమంది వాలంటీర్లు సిద్ధమవుతున్నారు.

చిటగాంగ్ విప్లవ యోధుడు అంబికా చక్రవర్తి మహాసభకు వస్తారు. అంబికాచక్రవర్తి చిటగాంగ్ ఆయుధాగార దోపిడీలో ప్రముఖపాత్ర వహించిన ఆదర్శమూర్తి.

కార్యక్రమం: 16, 17 వ తేదీ ఉదయం 6½ గంటల నుండి 9½ వరకు సాయంత్రం 4 గంటల నుండి 6½ వరకు ఆటలు, వ్యాయామ పోటీలు.

18 వ తేదీ వైజ్ఞానిక పోటీలు.

18 వ తేదీ రాత్రి 8 గంటలకు మహాసభ ప్రారంభం. సభానంతరం జిల్లా ప్రజానాట్యమండలివారి "ఇదీలోకం" నాటక ప్రదర్శనం ఉన్నాగు మూడు బాల సంఘంవారి నృత్యాలు ఇతర వినోదాలు వుంటాయి.

సైన్యక కీలక స్థానాలకే అమెరికా ఖర్చు పెడుతోంది

మనం పెత్తనంకోసం ప్రాకులాడితే ఆశియా సోవియట్ వైపు వెడుతుంది

హెన్రీ వాలెస్ రేడియో ప్రసంగం

లండన్, ఏప్రిల్ 13

అమెరికా మాజీ ఉపాధ్యక్షుడు హెన్రీ వాలెస్ నేటిరాత్రి బ్రిటిష్ రేడియోలో ఇలా ఉపన్యసించాడు:

"అమెరికాలో బ్రహ్మాండంగా ధాన్యం ఉత్పత్తికి వీలయ్యే ప్రదేశాలు వ్యర్థంగా పడి వున్నవి. ఆహారం అవసరమైన ప్రజలకు కొనడానికి తగిన డబ్బులేక ఈ స్థితి ఏర్పడింది. ఇదే ప్రపంచంలోని ఇబ్బందు లన్నిటికీ మూలకారణం. భారతదేశం, చైనా, దక్షిణ అమెరికాలోని ప్రజలు అతి దరిద్ర స్థితిలో ఉన్నారు. వారికి వస్తువులెన్నో అవసరం. కాని వానిని కొనలేకపోతున్నారు. అందువల్లనే అమెరికాలో పనిలేక కార్మికులు బాధపడుతున్నారు. ఇప్పుడున్న ఇబ్బందులు యుద్ధాలు, ఆర్థిక వ్యవస్థ సరిగా లేకనే ఏర్పడ్డాయి.

ప్రపంచం రెండుగా చీలుతున్నది

"ప్రపంచం రెండుగా చీలిపోతున్నది, అమెరికా వస్తువులకు మార్కెట్టులుగా పనికి వచ్చే దేశాల జీవితస్థాయిని పెంచడానికి బదులుగా, మిలిటరీ కీలకస్థానాలకోసం అమెరికా ప్రభుత్వం ధనాన్ని వ్యయం చేస్తున్నది.

"దేశాలకు తుపాకులను ఆయుధాలను సరఫరా చేయడంమాని వ్యవసాయ పరికరాలు యంత్రాలను సరఫరా చేస్తే అమెరికా ఆర్థిక సంక్షోభంనుండి గట్టెక్కుతుంది. అలా ప్రపంచ వ్యాపారం ఉత్పత్తికూడ పెరుగుతుంది. అప్పుడు కమ్యూనిజం వర్ధిల్లు ప్రపంచంలో ఏర్పడకుండా చేయ వీలవుతుంది.

ఆశియా సోవియట్ వైపు చూస్తుంది

"ఆశియా ఖండంలో జాతీయ చైతన్యం విజృంభించింది. ఆ దేశాలను మన మింతవరకు కేవలం వలసదేశాలుగానే చూస్తు వచ్చాము. అమెరికా సామ్రాజ్యవాదం పెత్తనం కోసం పెనగులాడుతున్నట్లయితే ఈ ఆసియా నూతన జాతీయ చైతన్యం సోవియట్ వైపు, కమ్యూనిజంవైపు మరలుతుంది. తన మిత్రరాజ్యమదే నమకొంటుంది."

సోవియట్ రష్యా, అమెరికాలాగే అధికార విస్తరణకు ప్రయత్నిస్తున్నదనే అపవాదాన్ని ఖండించకుండా అన్ని దేశాలూ కలిసి ఉత్పత్తి వ్యాపారాలు పెంచుకోవాలని అన్నాడు. బ్రిటిష్ సామ్రాజ్యం పడిపోవడం లేదని, ఇండియాప్రజలతో కొత్త కంట్రాక్టు చేసుకుంటుందని అన్నాడు.

మధ్యప్రాచ్యంలోని మానె గమలను ఉపయోగించుకొని వారికి వస్తువులనిచ్చే పద్ధతిలో పని చేయాలని సూచించాడు.

సోవియటుతో సహకరించాలి

"ఇలాంటి దృక్పథంతో పనిచేస్తే సోవియట్‌తో సహకారం చేసే అవకాశం ఏర్పడుతుంది. టెన్నిసీవారిలాగే జోర్డాన్ లోయనుకూడ అధునిక శాస్త్ర విజ్ఞానంతో అభివృద్ధిపరిస్తే నందనవనంగా ఆ ప్రదేశాన్ని మార్చవచ్చు."

"మనం సామ్రాజ్యవాదులముగా కాక సార్వకాలిక యజమానులుగా పని చేయాలని వాలెస్ ముగించాడు.

ఫ్రెంచి విలేఖరికి గ్రీస్ నుండి బహిష్కారం

గ్రీకు ప్రభుత్వపు దుశ్చర్య

ఏథెన్సు, ఏప్రిల్ 13

ఫ్రెంచి కమ్యూనిస్టు పత్రిక లాహ్యూమనైట్ విలేఖరి జెర్మెన్ రెగాల్ గ్రీసును గురించి అగౌరవకరంగా వ్రాసాడనే నేరంమోపి గ్రీసు ఫాసిస్టు ప్రభుత్వం ఆయన గ్రీసు వదిలిపొమ్మని ఆజ్ఞాపించింది.

గ్రీకు సరిహద్దు పరిస్థితుల విచారణకు వచ్చిన మిత్రరాజ్య విచారణసంఘం విచారణ కాలంలో గ్రీకు గెరిల్లా నాయకుడు జనరల్ మార్కోస్‌ను చూసి మాట్లాడిన విదేశీపత్రికా విలేఖరి రెగాల్ ఒక్కడే.

ఈవిధంగా తన పత్రికా విలేఖరిని దేశం నుంచి వంపివేసినందుకు ఏథెన్సులోని ఫ్రెంచి మంత్రి అసమ్మతి ప్రకటించాడు.

ఇరాన్ కార్మిక నాయకుని అరెస్టు

టెహరాన్, ఏప్రిల్ 13

ఇరాన్ కార్మిక సంఘ సమాఖ్య ప్రధానకార్యదర్శి రెజా రుస్తాను టెహరాన్ పోలీసులు అరెస్టుచేశారు.

కార్మిక సంఘాలపై ఇరాన్ ప్రభుత్వ నిర్బంధ చర్యలను విచారించవలసిందని రెజారుస్తా కోరినమీదటనే ప్రపంచ కార్మిక సంఘ సమాఖ్యవారి ప్రతినిధులు మార్చి రెండవవారంలో ఇరాన్‌వచ్చి పరిస్థితులను పరిశీలించారు.

బొంబాయి ఎలక్ట్రిక్ కార్మికుల సమ్మె

సాగించడానికే నిర్ణయం

బొంబాయి, ఏప్రిల్ 13

బొంబాయి ఎలక్ట్రిక్ సప్లయి అండ్ ట్రాన్స్‌పోర్టు (ట్రాం) కంపెనీ కార్మికులు నేడు 3 గంటలసేపు చర్చించి సమ్మె సాగించడానికే నిర్ణయించారు. 'చాలా ప్రమాదాలురాబోతున్నాయ'ని భయపడుతూ సమ్మె మానమని సలహాయిచ్చిన యూనియన్ అధ్యక్షుడు అలీభాయ్ రాజీనామా యిచ్చాడు.

బొంబాయి కార్మికమంత్రి గుల్జారీలాల్ నందా సమ్మె విచ్ఛిన్న పరచడానికై కంపెనీల యజమానుల కార్లు, లారీలు తీసుకొని నడపడానికి ప్రయత్నిస్తున్నా ఫలితం లేకుంది. ఆయన సమ్మె విధ్వంసనానికి 30 కార్లు మాత్రం పోగుచేయ గలిగాడు.

ఆర్డినెన్సుడిపో కార్మికుల సమ్మె

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

ఢిల్లీ కంటోన్మెంటులోవున్న ఆర్డినెన్సు డిపోలో కార్మికులు 10 వేలమంది సోమవారంనుండి సమ్మెచేస్తామని నోటీసునిచ్చారు.

మారు పుస్ట్కాలు చూపబడే తమ్ము నిరుద్యోగులను చేయరాదని వారి కోరిక.

ఆర్డినెన్సుడిపో లాకౌట్

అలహాబాద్, ఏప్రిల్ 13

ఛియోకిలోని కేంద్రప్రభుత్వపు ఆర్డినెన్సు

సమాధాన పడాలంటే నాయకుని వొదలాలి

బకింగ్‌హాం మిల్లు కార్మికుల సమాధానం

మద్రాస్, ఏప్రిల్ 12

ఏప్రిల్ 8 వ ప్రభుత్వం ఇచ్చిన సూచనల మీదమీదేంచేయదలచారని మద్రాస్ ప్రభుత్వం బకింగ్‌హాం మిల్లు కార్మికులను అడిగింది. తమ నాయకుడైన అంథోనీపిళ్ళెను విడుదల చేస్తే తప్ప సమ్మె విరమించే ఆలోచన పెట్టుకోమని వారు చెప్పారు.

సమ్మె విరమిస్తే తప్ప అంథోనీపిళ్ళెను విడుదలచేయమనీ, అతడు సంప్రతింపులకైనా అయనను మద్రాసు జైలుకు బదిలీకూడ చేయమనీ, ఏప్రిల్ 8 వ మద్రాసు ప్రభుత్వం కార్మికులకు చెప్పింది. ఇప్పుడు ప్రభుత్వపు ధోరణికి కార్మికులు యీవిధంగా సమాధానం యిచ్చారు.

నామక్కల్ కాల్పులపై మంత్రికి రాయబారం

తమిళనాడు కాంగ్రెస్ కమిటీ సభ్యుని నివేదిక

సేలం, ఏప్రిల్ 10

తిరుచెంగోడులో ఒక వారం రోజులుగా వుంటున్న పోలీసు మంత్రి సుబ్బరాయన్ వద్దకు తమిళనాడు రాష్ట్ర కాంగ్రెసు కమిటీ సభ్యుడు కె. మారప్పగౌండరు రాయబారం వెళ్ళి నామక్కల్ తాలూకాలో పోలీసు కాల్పులకాల్చి దురంతాలు చేసినవిషయాన్ని విచారించవలసిందని కోరారు. అంతావిని మంత్రి జిల్లా అధికారులనుంచి రిపోర్టు తెప్పించుకొంటామని సెలవిచ్చారు.

ధాన్య సేకరణోద్యోగినామక్కల్ తాలూకా రైతులనుండి ధాన్య సేకరణచేస్తూ రైతువద్ద 3 నెలలకు సరిపడు ధాన్యంమాత్రం వుంచుకొని మిగిలిందంతా ఇవ్వాలన్నాడు. రైతులు ఏడాదికిసరిపడు ధాన్యంవుంచుకొని మిగిలింది ఇస్తామన్నారు. ఉద్యోగిపోలీసులనుతెచ్చాడు. వారు తుపాకులు కాల్చి ఇళ్ళన్నీ కొల్లగొట్టారు. పైగా కోర్టులలో 60 మంది వరకు శిక్షలు వేయించారు.

పోలీసుల దురంతాలను విచారించాలనే కాంగ్రెసువారి కోరికకు కాంగ్రెసు మంత్రి పోలీసు అధికారుల రిపోర్టులు సంపాదించాలని సమాధానం.

డిపోలోని కార్మికులు సోమవారం నుంచి సమ్మె చేయడానికి నోటీసు యివ్వడంచేత అధికారులు డిపోను మూసివేస్తూ ప్రకటన చేశారు.

కార్మికులను తగ్గించడం ప్రజాక్షేమంకోసమేనట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

ఆర్డినెన్సు డిపోలలో కార్మికుల సమ్మె సమ్మెలను పరిశీలిస్తూ, దేశరక్షణశాఖ నేడొక ప్రకటనచేసింది. ఈ కార్మికులు తమ్ముఉద్యోగాలనుంచి తప్పించేసుకుందు మారు ఉద్యోగాలు చూపాలనీ, తమ సంఘాలను గుర్తించాలనీ ప్రధానంగాకోరుతున్నారు. దేశరక్షణ శాఖలో ఉద్యోగులు కార్మికులలో చైతన్యం గలవారిని ఉద్యోగాలనుండి క్రమంగా తొలగించివేసి సంఘాలందర నాడుల్చుకోవాలని యెత్తువేశారు. గత రెండు నెలల్లోనూ ఈ విధంగా దేశం మొత్తంమీద రెండులక్షలమంది యువకులను ఈవిధంగా నిరుద్యోగుల్ని చేశారు.

కార్మికులు కట్టుదిట్టంగా సంఘటితమై ఈ నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నారు. కాని, కాంగ్రెస్ రాజ్యాంగిక ప్రభుత్వ సభ్యుల చేతిలోనే వున్న దేశరక్షణ శాఖవారు ఈ ప్రతిఘటనపై ప్రజలలో దురభిప్రాయం కలిగించడానికై ఒక ప్రకటన చేశారు. దానిలో వీరందరినీ ఉద్యోగాలలో ఉండడంవలన ప్రజలపై పన్నులభారం హెచ్చుతుందనీ, ప్రజాక్షేమాన్ని గుర్తించే తాము ఈ పని చేస్తున్నామనీ చెప్పారు. ఈ విధంగా సమ్మెదారుల అసలు కోరికలను నిరాకరించి మరి పై ప్రజల కభిమానం కలుగకుండా చేయాలని వారి సంకల్పం.

అమెరికా సామ్రాజ్యవాదన్ని ప్రతిఘటించాలి

నిరోధకశక్తులను హతమార్చాలి

కమ్యూనిస్టు నాయకుల సంయుక్త ప్రకటన

లండన్, ఏప్రియల్ 14

బ్రిటన్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కనడా ప్రోగ్రెసివ్ పార్టీ నాయకుడు కలిసి ఈ క్రింది సంయుక్త ప్రకటన చేశారు:

"ప్రపంచాన్నంతా తన పెత్తనంక్రిందికి తెచ్చుకోవాలని హిట్లర్ కలలుగన్నాడు. అతని ఉద్దేశాన్ని ఈనాడు అమెరికా సామ్రాజ్యవాదులు అమలుజరుప జూస్తున్నారు. ఈ దారుణ సంఘటనను మేము జరుగనివ్వము.

"మా దేశాలలోని ప్రజలను అమెరికా సామ్రాజ్యవాదుల అభివృద్ధినిరోధక భావాలతో బంధింప జూస్తున్నారు. ఇలాంటి ఘాతుక శక్తుల విధానాలకు వ్యతిరేకంగా మేము ఎడతెరపిలేకుండా పోరాటం సాగిస్తాము.

"పరస్పర విశ్వాసంతో స్వతంత్ర ప్రాతిపదికపై మాదేశ ప్రజలం సంఘటితులైతే ప్రణాళికా బద్ధమైన ఉత్పత్తి సంపకాలను సాగించ వీలవుతుంది. వస్తువులను, ఆహార పదార్థాలను, ముడిసరుకులను పరస్పరం సరఫరాచేసుకొని, ఇండియా, బర్మా, మలయా దేశాల అభివృద్ధికి పాటుబడతాము.

"ఆ దేశాలు స్వతంత్రమైనతర్వాత గ్రీస్, టర్కీలలాగా సామ్రాజ్యవాదుల రాక్షసపు పెత్తనం క్రిందికి పోకుండా మేము ప్రతిఘటిస్తాము."

ఈ ప్రకటనలో బ్రిటిష్ సామ్రాజ్యంలోని దేశాల కమ్యూనిస్టుపార్టీల మహాసభ (లండన్) చర్చల ఫలితాలను సమగ్రంగా సమీక్షచేశారు.

సామ్రాజ్యాల కాలం పోయింది

లండన్‌లో జాతీయ వారోత్సవం

లండన్, ఏప్రిల్ 13

ఇండియా లీగు యాజమాన్యంతో హార్బోర్న్ హాలులో జలియన్‌వాలాబాగ్ దినోత్సవం జరిపారు. సభలో జూలియస్ సిల్వర్‌మాన్ (లేబర్ పార్లమెంటు సభ్యుడు) ఇలా ఉపన్యసించారు.

"జలియన్‌వాలాబాగ్‌తో ఒక నూతన యుగంప్రారంభమయింది. ఆయుగమిప్పుడు పరిణతమైనది. ఆ రోజే సామ్రాజ్యవాద ప్రభుత్వంతో జాతీయవాదులు ఎదుర్కోవడం తీవ్రంగా ప్రారంభమైంది.

"మానవ చరిత్రలో సామ్రాజ్యవాదం ఘాతుకమైన అభివృద్ధి నిరోధకశక్తిగా పని చేసింది. దీనిమూలంగా పాలితులేకాక పాలకులుకూడ హీనస్థితికి దిగిపోయారు. ఏమైనప్పటికి సామ్రాజ్యం రోజులు గతించాయి. నెహ్రూ మనకుసందేశం పంపారు. ఇందులో నూతన శకం ఆరంభమవుతున్నది.

"ఇండియాను మనంతట వదిలిరావాలి, లేదా రక్తపాతంలో మునగాలి. అలాకూడా కొద్దిరోజులే ఉంటగలం. లేబరు ప్రభుత్వం అసలు వదిలి రావాలనే నిశ్చయించింది. 40 కోట్ల ప్రజాప్రవాహాన్ని ఆపడం ఎవరితరమూ కాదు."

లండన్ భారత విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు [illegible] మాట్లాడుతూ 'జలియన్‌వాలాబాగ్ హింసాకాండలో హిందూ ముస్లిం - సిక్కుల రక్తం కలిసి ప్రవహించింది. ఆ సంఘటనను మనం మరచిపోరాదు" అన్నారు.

కృష్ణమీనన్, పండిత నెహ్రూ, మొదలైన వారు సందేశాలు పంపారు.

అలాగే బర్మింగ్‌హామ్‌లోకూడ జలియన్‌వాలాబాగ్ దినోత్సవం జరిగింది. డాక్టర్ దండ్, ప్రేమ్ మొదలైనవారు ఉపన్యసించారు.

గాజుల్లంకలో తప్పుడు కేసులకు పోలీసు సన్నాహాలు

బందరు, ఏప్రిల్ 13

గాజుల్లంక పోలీసుల అమాయిత్యాల మూలంగా మరణించిన వీరమాత దావిరెడ్డి వియ్యమ్మగారి శవాన్ని కొల్లూరుకు తీసుకొనిపోయినారు. బంధువులనుగూడ రానీయలేదు. జమీందారీ బంధువు చంద్రమౌళి అనుచరులను పంచాయతీదార్లుగా పెట్టి రిపోర్టు వ్రాయించినారట. ఆమె డయాబెటిస్ రోగం వలన చస్తే తుపాకీ దెబ్బలవల్ల చచ్చినట్లు వ్రాశారట. ఆమె కొంగుకు పోటాసియం కట్టి అదికూడ వ్రాయించినట్లు తెలుస్తుంది.

200 పూరి యిళ్ళుగల గాజుల్లంకలో 200 మంది రిజర్వు పోలీసులు మకాంపెట్టారు. పురుషులు భయపడి యిళ్ళవగ్గర ఉండటం లేదు. స్త్రీలను బెదిరిస్తున్నారు. అనవసరంగా స్త్రీలను పలకరించి "నీ మొగుడు ఏమైనాడు చెప్పు" అని దబాయిస్తున్నారు. నాయకులను పట్టివ్వకపోతే గ్రామాన్ని తగలబెట్టుతామని బెదిరించుచున్నారు. గాజుల్లంక ద్రోహి నర్సయ్య తమ్ముళ్ళు పోలీసులకు కల్లు, మాంసము చేరవేస్తున్నారు. వీళ్ళు దెబ్బలాటకు ఉపయోగించే కర్రలు 300 తెప్పించారట. గాజుల్లంక చుట్టూ, మిగ్గలన్ని రేవులలోను పోలీసు కావలా పెట్టారు. ప్రయాణీకులను అటూ ఇటూ పోనీయటలేదు. 11 వ తేదీన డిప్యూటీ కలెక్టరు, డిప్యూటీ సూపరింటెండెంటుల దగ్గర రైతులు జరిగిన సంగతి చెప్పారు. నాయకులెవరని సూపరింటెండెంటు అడిగితే ద్రోహి దావిరెడ్డి నర్సయ్య కొన్నిపేర్లు చెప్పాడు. గాజుల్లంక కరణం, చల్లపల్లి సూర్యనారాయణరావుగార్ల పేరులను, ఇంకా గ్రామంలో మరికొందరిపేర్లు చెప్పాడు. గాజుల్లంక కరణం, కాంగ్రెసువాదిఅయిన పారుపల్లి కృష్ణమూర్తి గారిని అరెస్టుచేసి రిమాండులో ఉంచారు. జామీనుకూడా నిరాకరించారు. కొన్ని ఇళ్ళు సోదా చేశారు. నిషిద్ధమైన వేవీ కనబడలేదు. ఈ తీవ్ర నిర్బంధాలనుచూచి చూచి ప్రజలు కాంగ్రెసు ప్రభుత్వంలోనేనా ఈ అమాయిత్యాలు అని అసహ్యించుకొంటున్నారు.

లంకల తగాదా యావత్తు మొదటినుండి యుకలా వెంకట్రావుగారికి తెలుసు. లంకల రాయదారులకు [illegible] దొరవుడరానని మద్రాసులోనూ, ఢిల్లీలోనూ, వారు రైతులకుచెప్పారట. ఇప్పుడాయన మంత్రి పదవిలోనికి వచ్చారు. ఔత్సుం కలిగించుకొని రిజర్వుపోలీసులను వెంటనే తొలగించి 4 వందు ప్రాణాలు బలిగొన్న పోలీసుల మీద చర్యతీసికొన వలసినదిగా రైతులు పెటిగ్రాములు యిచ్చారు.

పట్టిచ్చినవారికి ఖర్చులతో సహా బహుమానము

గుర్తులు: కర్రిమచ్చలు, ముఖముమీద రావిఆకుమాదిరి తెలుపుమచ్చ, బొడ్డుక్రింద తెలుపు, ముందుభాగముకంటే వెనుకభాగము కొందము ఎత్తుగా నుండు 8 మాసముల వయస్సుగల పొడుగ్రాగు కోడెదూడను దొంగలు తోలుకొనిపోయినారు. పట్టిచ్చిన వారికి బహుమానం యివ్వబడును.

వీరమాచనేని కుటుంబయ్య,
కాటూరు గన్నవరం తాలూకా, కృష్ణాజిల్లా.

Edited Printed & Published by Karragadda Rajagopala Rao at the Prajasakti Press, Mochalrajapuram, Bezwada.

END OF ISSUE